ప్రేమించడానికే కాదు; పెళ్ళి చేసుకోవడానికి కూడా ఈ వ్యవస్థలో పెద్దల ఆశీస్సులు వుంటే శ్రీరస్తు శుభమస్తు.

[మహి రాజుని ప్రేమించింది. పెళ్ళి చేసుకుంది. అది ప్రేమ వివాహం అనుకుంటే, అనుకున్నవారిదే పొరబాటు. అన్ని ప్రేమ పెళ్ళిళ్ళ సంగతీ తెలీదుగాని, మహి పెళ్ళిమటుకు లవ్ మారేజ్ కానే కాదు.]

టేబిలు మీద పుస్తకాలు సద్దుకుని పేపర్లు తనక్కావలసినట్టు అమర్చుకుంది మహి. నోట్సు తయారుచేసుకుందుకు కూర్చుంది. విన్ను చదువుకోనిస్తానా అన్నట్టే ఫోను మోగింది. ఉస్సురంటూ లేచెళ్ళి అందుకుంది.

"మహి వుందాండీ?" సుజాత కంఠం సుపరిచితమే. "నేను-మహినే మాట్లాడుతున్నది." మహి మొహం వికసించింది. "ఏమిటి గాలిలా మళ్ళింది? పాత స్నేహితులు గుర్తుకొచ్చారేం" నిష్ఠూరంగా అంది.

"ఏమ్మా నువ్ ఫోన్ చేస్తే ఏం పోతుందని? నువు చేస్తావనే కాచుకుని వున్నా విన్నావా" సుజా నవ్వు విన్పించింది.

వారిద్దరూ స్కూలునుంచి క్లాస్ మేట్సు. మంచి స్నేహితులు. బి య్యే స్పీ దాకా కలిసే చదువు సాగించారు. మహి ఫిలాసఫీలో చేరింది. సుజాత ఎమ్మెస్సీలో చేరింది. దాంతో యిద్దరికీ తరచూ కలుసుకోడం పడ్డంలేదు. ఇద్దరికీ కొత్త స్నేహాలూ, చదువూ, కాలేజీల మార్పూ, ఇళ్ళకి వచ్చి చూసుకునే తీరిక కూడా చిక్కడంలేదు.

ఎన్నెన్నో విశేషాలు చెప్పుకోవాలి. ఎక్కడ మొదలెట్టాలో తెలియక ఇద్దరూ కాస్సేపు మౌనంగానే వుండిపోయారు.



# ఇంకో ప్రేమ వివాహం

లలిత

బలవంతాన నోరు విప్పి మహి అంది. "అమ్మా, నాన్నా పార్టీకెళ్ళారోయ్. ఫోను మందే. ఎవరూ చాలించమనేవాళ్ళు లేరింట్లో."

"ఇక్కడా అదే కేసు. చెప్పు ఏమిటి విశేషాలు?"

"నువ్వే చెప్పాలి. నాకేదీ అంతా కొత్తే. యూనివర్సిటీలో పాతాలూ కొత్త, పరిచయస్థులెవరూలేరు. మన కాలేజీ కుర్రాళ్ళప్పుడప్పుడూ కాంటీనులో కనిపిస్తారు, పలకరిస్తారు అంతే. మన లెక్చరర్లంతా కులా

జ్యోతి పజిల్స్ రిజి. నెం. 2/77-78
చిన్న ప్రశ్న-1, రు. 10,000
1 ఎంట్రీ 1 రూ. 10 ఎంట్రీలు 6 రూ.
ముగింపు : 12-9-77 ఫలితం : 18-9-77 డైలీలో
ఎన్. టి. ఆర్. నటించిన ఒక చిత్రం పేరు వ్రాసి పంపండి. విజేతలకు సొమ్ము పంచబడును. విజేతల లిస్టుకు, చిన్న ప్రశ్న-2 కు 25 పైసల స్టాంపులు పంపండి. M.O.లను, ఎంట్రీలను ఈ క్రింది అడ్రసుకు పంపండి.
**P. Usha Rani, Jyothi Puzzles**
**Vellatur (P. o.), (Via) Tenali R.M.S.**
**Guntur (Dt)**

డా॥ పి.వి.కె.రావ్, B.A., సెక్స్ స్పెషలిస్ట్

వైద్యవిద్వాన్-వైద్యాచార్య, హస్త ప్రయోగం, నరముల బలహీనత, అంగము చిన్నదగుట శీఘ్రస్కలనము-శుక్ల నష్టము. సుఖ రోగములకు మానసిక వ్యాధులకు ఆయుర్వేద చికిత్స. పోస్టుద్వారాకూడా చికిత్సగలదు.
రావూస్ క్లినిక్,
జి. బి. రోడ్, తెనాలి. ఫోన్ 100.

SUVARNA

# తెల్ల మచ్చలు
మా స్వస్తికా బూటి తెల్లమచ్చ రంగు సమూలంగా త్వరితగతిని మామూలుగా మార్చును. 2 నెలలకు ఒక సీసా ఉచితంగా ఇవ్వబడును.
## తెల్ల వెంట్రుకలుండవు
పీగడడం మాకు ఇష్టంలేదు. కాని మా 'కేశరంజన్' ఆయుర్వేదిక్ పెంటెడ్ ఆయిల్ తెల్ల వెంట్రుకలను నల్లగా మార్చును. మొదట తెల్ల వెంట్రుకలను నల్లవిగా మార్చి అటుపైన నల్లని వెంట్రుకలే వచ్చును. ఈ ఆయిల్ జ్ఞాపకశక్తి, కంటిచూపు వృద్ధి పరచును. లాభం పొందినవారు 1000 పైగా మాకు వ్రాసియున్నారు. లాభం లేకున్న డబ్బు వాపసు. ధర రు. 12/-.
SHYAM AYURVED BHAVAN
(S-5)
P.o. Katri Sarai (Gaya)

నేనా? ట్యూటరుగారు ఎలా వున్నారు?"

మహి పేరు ట్యూటరు పేరుతో జోడించి ఆమెని అల్లరి చేసే వారంతా, ఆమెకి ఆయనంటే పరమ రోత! నవ్వులతో కబుర్లకి దిగారు.

"రాజుకి ప్రమీల అని కొత్త గర్ల్ ఫ్రెండు దొరికిందిట తెలుసునా మహీ?"

మహి ఓ క్షణం నిశ్చేతనంగా వుండిపోయింది ఎదురు చూడని ఆ వార్తకి.

"మొన్నో రోజు కాంటీనులో చూశాను రాజు గాంగునీ, ఒక కొత్త మొహాన్నీ. ఈమే కాబోలు" మామూలుగా అనేసింది పైకి.

"పెళ్ళి చేసుకుంటారుట." సుజాత చేరవేయాల్సిన కబుర్లు చెప్పసాగింది. రాజుకి ప్రమీల అంటే హఠాత్తుగా, ఎక్కడలేని ప్రేమా పుట్టుకొచ్చిందట. ఆ అమ్మాయి ఎకొన్నమిక్సు జూనియరట. అతనంటే బోలెడు పిచ్చిట. పబ్లిగ్గా వూరంతా తిరుగుతున్నారుట. తల్లికూడా చెప్పేశాడుట. (ఆవిడ గొప్ప క్లాసికల్ సింగరు. చండశాసనురాలూ, అహంభావీ, కొడుకు విషయంలో పరమ స్వార్థపరురాలూ)

"ఆవిడేమందో?" కుతూహలంగా అడిగింది మహి. "ఊహించలేవూ? బ్రాహ్మణుల పిల్లట. వాళ్ళకి యిరువేపులా పెద్ద లేవరూ ఒప్పుకోరుట. వీళ్ళ ధైర్యాన్ని మెచ్చుకోవాల్లే, మొన్న సిల్వర్ సాండ్ర పిక్నిక్కు వెళ్ళామా, ఆరోజు చూడాలి వీళ్ళిద్దరి విరగబాటూ.... సినిమా లవ్ సీన్లలా...."

"పిక్నిక్కు ఏమిటీ?" చచ్చిన పాములా అడిగింది. దెబ్బమీద దెబ్బ కొడుతున్నట్టున్నాయీ కబుర్లు మహికి.

"డిపార్టుమెంటులో వాళ్ళమంతా వెళ్ళాంలే. రోజూ సంగతి తెలుసుగా, సీనియారిటీ గట్రా లేవు. తన కారు పట్టుకొచ్చాడు, కార్తో బాటూ అమ్మాయినీ...." ఇంకా విశేషాలు చెప్తున్న సుజాత కంఠం విన్పించడం మానేసింది మహికి. "ఎన్నాళ్ళగా?" అంది అయిష్టంగానే.

"జులై నుంచీ, కాలేజీలు వోపెనయిన దగ్గర్నుంచీ మొదలయింది."

"యిన్నాళ్ళూ చెప్పలేదేం సుజీ?" మహి కంఠం కోపం, అయిష్టం, కుతూహలం, బాధ, కలబోసుకుని వింతగా ధ్వనించింది.

"నీ కింతరెస్టు వుంటుందనుకోలేదు. నువ్వొకసారయినా రాజు మాట ఎత్తితే చెప్పివుందును.... నా అంతట నేను చెప్తే చాడీలు మోస్తున్నట్టుండదూ?" సంజాయిషీ చెప్పుకోబోయింది సుజాత.

"పోన్లే ఈ ప్రమీలన్నా రాజుని సుఖపెడుతుందేమో...." సుజాత మాటలు విని పించుకోనట్లే అంది.... "సుఖపెట్టే లోగా తను బాధపడకుండా వుంటే చాలు. నీకు తెలియనిదా రాజు తత్త్వం? పసిపాపలా, కొత్త బొమ్మ చూస్తే పాతదాన్ని మరిచిపోతాడు."

మహి నుదురు చిట్లించింది. "రాజు ఈమెని 'సీరియస్'గా తీసుకోడంటావా?" అంది. అంతట్లోనే, తనే "అతను అందర్నీ ఎదుట వున్నంతసేపూ సీరియస్‌గానే తీసుకుంటాడులే. కను మరుగయితేనే మరిచిపోతాడు" అంది. మళ్ళీ తనే "పోనీ మనింటికి ఎప్పుడొస్తావు?" అంటూ టాపిక్ మార్చేసింది ఆ స్టేటుమెంటుమీద చర్చచేసే అవకాశం స్నేహితురాలికి ఇవ్వకుండా.

యాభై నిముషాలు సుజాతతో సంభాషణలో గడిచిపోయాయని గడియారం చెప్పింది. రిసీవరు పట్టుకొని తిమ్మిరెక్కిన వేళ్ళు విరుచుకుంటూ టేబిలుమీద తలవాల్చింది మహి. ఇదన్నమాట. ఇంకా తనమీద కోపంతో వున్నాడనుకున్నది. కాని తనని పూర్తిగా విస్మరించి....ఆ రోజు లీలగా చూసిన ఆ అమ్మాయిని గుర్తు చేసుకునే ప్రయత్నం చేసింది. విశేషమైన అందంకాదే.

తను మటుకు ఏమందంగా వుంటుంది? పెద్ద కళ్ళు, మంచి ఫిగరూ. ప్రేమ లేఖలు రాసిన వాళ్ళూ, వెంటబడి తిరిగిన వాళ్ళూ, రాజు మటుకు తనని చాలా అందంగా వుంటానన్నవాళ్ళే, సెక్సీగా, అప్పుడప్పుడు విరిగిన బొంగురు దనంతో మెత్తని కంఠం మటుకు, టేప్‌లో విని తనే ఆశ్చర్యపోయిందొకసారి! మరి ఆ అమ్మాయిలో ఏముందని.... ఈ యింటర్వ్యూ రోజున తన్ని ఎంత ఆరాధనగా చూసి, వారం రోజుల్లో కోపం తగ్గిపోతుంది. అప్పుడు ఫోన్ చేస్తాను అన్నాడు! అంతట్లోనే ఈ కథ మొదలెట్టాడు.

తనింకా ఫోన్ మోగేందుకు రోజులు లెక్కపెడుతూ, అతని కోపం ఎలా పోగొట్టాలో ఆలోచిస్తోంది. తిక్క తేలిపోయిందింక!

ఎంత ప్రాధేయపడ్డాడారోజు, పెళ్ళి చేసుకొమ్మని! తనూ దూరం ఆలోచించి వద్దందేకాని, ప్రేమ లేక నా? మరతను ఎన్నిసార్లడిగినా ప్రేమ మాట ఎత్తేది కాదేం తను? ఈసారి చెప్పేద్దాం అనుకుంది. కాని ఆ అవకాశాలు చెయ్యిదాటిపోయాయి.

ఇంట్లో ఎవరికీ తన బాధ తెలియనివ్వలేదు మహి. ఆనందంగా వున్నదని వూహించుకుంటున్న తల్లి తండ్రులని బాధ పెట్టడం యిష్టంలేక. రెండ్రోజుల

తర్వాత సుజాత యూనివర్సిటీకి వచ్చినపుడు యింకొన్ని విశేషాలు తెలిశాయి మహికి. ఫోనుమీద విని వుండడంవల్ల తన దుఃఖాన్ని దాచేసి, అతి మామూలుగా నటించింది.

రాజు తల్లి అతని జాతకం ఎవరో పురోహితుడికి చూపించిందట. ప్రేమ వివాహమూ, వర్ణాంతరమూ అని నిర్ధారించి చెప్పాడట. తల్లిమాట ఈ విషయంలో చెల్లదట. బోలెడు ధనలాభం కలుగుతుందటా సంబంధం వల్ల. ఆవిడ యిది విని ఎలా చెల్లదో చూస్తాను అని శపథం చేసిందట.

"ప్రమీల ఫామిలీ బాగావున్న వాళ్ళేనా?" అనడిగింది మహి. "ప్రమీలకి అన్నయ్య వున్నాడు. వదిన చాలా ఖచ్చితం మనిషి. చూచాయగా తెలిసినా గెంటేస్తుంది."

"మరింత ధైర్యంగా తిరుగుతున్నారేం?"

సుజాత నవ్వింది. "ఏం చెప్పమంటావు? రాజుతో చెప్పిచూస్తే, ఏడిశావు అంటాడు." యింకా నవ్వుతూనే అంది. "నువ్వొకత్తివే ఏదేనా అతన్ని ఒప్పించగలదానివి, నువ్వు చెప్పి చూస్తే...."

"అది జోకా, సూచనా?" మహి గంభీరంగా అంది.

"నేను జోగ్గానే అన్నాను గాని అదే నిజం కూడానూ. నీకూ తెలుసు," సుజాతా సీరియస్ అయింది.

ఆరోజే రాజు కన్పించాడు మహికి. వారిద్దరూ కాఫీ తాగడానికి వెళ్ళారు కాంటీనుకి. రాజుని చూస్తూనే "నాకు తెలుసని చెప్పను" అంది మహి. అర్జంటుగా సుజాత జవాబిచ్చే లోపలే రాజు వీరిని చూసి వచ్చి హలో చెప్పాడు.

మహిని చూసి అతనికళ్ళు ఎప్పట్లానే వెలిగాయి. మహికి కత్తితో పొడిచి దాన్ని తిప్పినట్లు అనిపించింది. వెంటనే పాయింటుకి వచ్చేసి, "నిన్ను మీ క్లాసురూం దాకా దిగబెట్టొచ్చా?" అన్నాడు. తలూపింది.

అంతట్లో మహి కొత్త క్లాసుమేటొకత్తి అటువచ్చి: "మహేశ్వరీ ప్రొఫెసరుగారు నిన్ను పిల్చారు, ఎల్లుండి సెమినారు గురించి." అంది.

"సుజీ, ఎక్స్‌క్యూజ్‌మీ, ఫోన్ చేస్తానులే ఆయనొక పట్టాన వదలడు.." రాజు సంగతి మరిచిపోయినట్టు.

"నిన్నెవరు ఓ పట్టాన వదుల్తారు గనక!" రాజు హాస్యానికి చిన్న నవ్వొకటి విసిరి "నువ్వేం మారావు రాజూ?" అంది మహి. సుజాత ఇద్దర్నీ మార్చి మార్చి చూస్తోంది.

"నేను వెళ్తాను" వెనక్కి తిరిగి చూడకుండా నడిచింది మహి. తనకి ప్రమీల సంగతి తెలిసి వుండబట్టిగాని ఈ రోజెంత అవమానమయిపోయివుండును! తల కొట్టేసినట్టు అనిపించి వుండేది లేకుంటే.

రెండు వారాలు రొటీనుగా సాగాయి. రాజు గురించి ఆలోచించకుండా వుండడం అలవాటు చేసుకోడం చాలా కష్టం అని మహి గుర్తించసాగింది. సుజాత ఆనకట్ట లేకుండా నది పారినట్టు కబుర్లు చేరవెయ్యసాగింది. ఆ వార్తలతో మహికి మతిపోతోంది.

ప్రమీల ఇంట్లో తెలిసిపోయిందట. వదినగారు మెడపట్టి గేటవతలకి తోస్తే అన్నగారు కలగజేసుకుని ఇద్దర్నీ చీవాట్లు పెట్టాడట. మూడు రోజులు గదిలో తాళం వేసి వుంచారట. మాది సిన్సియరు ప్రేమ అనీ ఈ జంట మొత్తుకుంటున్నారట.

ఆ రోజు మళ్ళా మహి యింట్లో ఒకత్తే వుంది. ఫిలాసఫీ పుస్తకమొకటి చేతపట్టుకొని కిటికీలో కూర్చుంది. గేటులో కారాగింది. డ్రైవింగు సీట్లో రాజుని చూసి వులిక్కిపడింది. కారు దిగి గేటు తెరుచుకుని వస్తున్న స్త్రీని చూసి యింకా తడబడింది. ఎన్నోసార్లు ఫొటోల్లో చూసిన మొహం. ఎన్నోసార్లు కథలు కథలుగా పేపర్లలో చదివిన రాజు చెప్పగా విన్న వ్యక్తి. అహంభావం మూర్తీభవించిన తనకెంత ఆత్మీయమైన మనిషి– రాజు తల్లి


విజయ సాహితి అనుబంధ సంస్థ

ఫిల్మ్ క్లబ్ [పజిల్ నెం-1]

మండపేట, తూ॥గో॥జిల్లా

రు. 20,000 లు గెలుపొందండి!

ఆల్ కరెక్టు రు. 15,000 లు 1, 2 తప్పులు రు. 5000 లు

ముగింపు : 26-9-77

కీ సొల్యూషన్ : 2-10-77

"ఆంధ్రజ్యోతి" దినపత్రికలో

1 ఎంట్రీ రు. 1-00; 10 ఎంట్రీలు రు. 5-00; 25 ఎంట్రీలు రు. 10

హీరోలతో జంట కలపండి

1. రామారావు.............. 2. నాగేశ్వరరావు.............. 3. కృష్ణ.............. 4. శోభన్‌బాబు..............

1. జయప్రద 2. వాణిశ్రీ 3. మంజుల 4. శారద 5. జమున 6. లక్ష్మి 7. రాజశ్రీ 8. కాంచన.

నిబంధనలు : 1. పైన 4గురు హీరోల పేర్లు ఇవ్వబడినవి. ఆ 4గురు హీరోలతోను క్రింద ఇవ్వబడిన 8 మంది హీరోయిన్లలో 4గురు హీరోయిన్లను మీకు నచ్చిన హీరోతో జంట కలపండి. 2. తెల్లకాగితముపై మీరు కూర్చిన జంట పేర్లు వరుసగా వ్రాసి, రుసుము క్రాస్ చేయని I. P. O. ద్వారాగాని, M. O. ద్వారాగాని పంపుతూ M. O. రశీదు తప్పక జతపర్చాలి. 3. M. O. రశీదు లేని ఎంట్రీలు, ముగింపు తేదీ దాటిన తరువాత చేరు ఎంట్రీలు పోటీకి తీసుకోబడవు. 4. ఒకరు ఎన్ని ఎంట్రీలు అయినా పంపవచ్చును. ఎన్ని బహుమతులు అయినా గెలుపొందవచ్చును. 5. మేనేజిమెంటు వారిదే తుదినిర్ణయం. స్టేట్ బ్యాంకు లాకరులో సీలు చేయబడి గ్రామాధికారుల సమక్షంలో తెరువబడే కీ సొల్యూషన్‌తో సరిపోలని ప్రతి మాట ఒక తప్పుగా లెక్కించబడును. 6. విజేతల లిస్టుకు, పోటీ నెం. 2 ఎంట్రీలకు 40 పైసల స్టాంపులు పంపండి. మీ ఎంట్రీలు M. O. లు

FILM CLUB, MANDAPETA, E. G. Dt కు పంపండి.

చిటుకులు:

## అది మా పని కాదు



"అధ్యక్షత వహించమని వేడితే వచ్చాను గానీ
అలంకరించటానికి కాదు మీ వేదికను; పోనీ
అడిగితే పారేద్దునుగా ఓ పది, అలంకారాల
ఖర్చులకని"
—అని ఆ ఆసామి తొక్కే చిందులను ఆపటం
ఎలాగని?

—భండారు పర్వతాలరావు

. గుండె దిటవుపరుచుకుని, ఆవిడ బెల్ నొక్కే లోపలే తలుపు తెరిచింది. "రండి" అంది.

"అమ్మాయ్ మీ అమ్మా నాన్నా వున్నారా?" అతి కరుగ్గా వచ్చింది ప్రశ్న. కచ్చేరీల్లో శ్రావ్యంగా పాడే కంఠం యిదేనా? అనుకుంది మహి.

"లేరండీ. పార్టీకి వెళ్ళారు. రాత్రవుతుంది వచ్చేసరికి." మర్యాదగా జవాబిచ్చింది. గుండెల్లో రైళ్ళు పరిగెత్తుతున్నాయి. తన తల్లికీ తండ్రికీ ఏం చెప్దామని వచ్చిందీవిడ?

"మంచిదే. నీతోనే మాట్లాడాలి నేను." లోపలెంత నిర్ఘాంతపోయినా సంబాళించుకుని "రండి కూర్చుందురుగాని" అని ఆహ్వానించింది.

ఆవిడ లోపలికి అడుగుపెట్టి తలుపు వేసింది. "మహేశ్వరి కదూ నీ పేరు?" తలూపింది.

"నేనెవరో తెలుసా?" దర్పంగా ప్రశ్నించింది ఆవిడ. మహి నవ్వింది "తెలియకపోవడమేమిటమ్మా?"

"రాజు నా కొడుకు తెలుసా?"

తలూపింది మహి. వున్నంతవరకూ నిజమే చెప్పదలుచుకుంది. రాజు తన గురించి ఏమన్నా అబద్ధాలాడి వుంటే, ప్రమీలతో తిరుగుడికి తన పేరు అడ్డం ఉంచుకుందామని ప్రయత్నిస్తే.... మంచి పని జరుగుతోంది అనుకుంది కసిగా.

"ఎలా?"

"ఒక్క కాలేజీలోనే చదువుకున్నాం కాబట్టి. ఏంన్విలర్లీకి క్లాసులు కలిసేవి కాబట్టి."

"బాగా పరిచయమా?"

"అంటే, చాలా సార్లు పలకరించుకుని మాట్లాడుకున్నాం. నా నోట్సు తీసుకునే వారు మీ అబ్బాయి." మహి దాచినంత దాచినా నిజమే చెప్పింది.

"రాజంటే నీ అభిప్రాయం ఏమిటి?"

"అభిప్రాయాలు ఏర్పరుచుకునేంత సన్నిహితత్వం లేదు నాకు. కాక నేనంత త్వరపడి అభిప్రాయా లేర్పరచుకొను. ఎవరి గురించీ." ఆవిడ ప్రశ్నిస్తున్నంత కొట్టినట్టూ జవాబిచ్చింది. ఆవిడ మొహంలో చిర్నవ్వు మెరిసి మాయమయింది.

"వాడేమో, మరి మీరిద్దరూ మంచి స్నేహితులనీ, నీ అంత తెలివైన పిల్ల ఇంకొర్తి లేదన్నట్టు మాట్లాడతాడెం?"

"ఏమో మీ అబ్బాయి ఏమనుకునేవారో నాకేం తెలుసు. ఎలా మాట్లాడతారో నాకు తెలుసు. నేను మీతో చెప్పినది మీరడిగిన దానికి సమాధానం. మీ అబ్బాయి గురించి నేనేం చెప్పను?" తొందర తొందరగా అనేసింది మహి.

"ఇదో మహేశ్వరీ, నాకో కప్పు కాఫీ యిస్తావా?" సౌమ్యంగా అడిగిందావిడ.

మహి తలూపి కిచెన్‌లోకి నడిచింది. ఆశ్చర్యకరంగా ఆవిడా మహి వెనకే వచ్చింది.

"యిన్‌స్టంట్ పర్వాలేదా?"

"వద్దు. టీ యో పాలో యివ్వు. యిన్‌స్టంటు తాగలేను నేను."

మహి మనసులోనే ఆనందపడింది. టీ బాగా పెట్టగలదు తను. రాజు పాపం కార్లోనే వుండిపోయాడు. తన చేతి టీ రుచి చూపే ఛాన్సు పోయింది.

"అయితే రాజు మీద నీకే అభిప్రాయమూ లేదా?"

"వుండేది. అల్లరి చేసే స్టూడెంటనీ, ప్రతి టెస్టూ ఎగ్గొట్టేవారనీ." మహి అకారణంగా చిర్రుమంది.

"యిప్పుడో?"

"నేనా కాలేజీలో లేను" విసుగ్గా అంది మహి.

"ఎన్నాళ్ళయింది రాజుని చూసి?"

"ఏమో. కాలేజి వదిలాక చూడలేదు. మొన్నొకరోజు కాంటీనులో కనిపించారంతే"

"వాడి స్వభావం నీకేమయినా తెలుసా?"

మహికీ ప్రశ్నల ధోరణి అర్థమవడం లేదు. సంకోచిస్తూ అంది: "ఎప్పుడూ సరదాగా మాట్లాడేవారనీ, వినోదంగా గడి


మొత్తం 74 గల నమూనా

| | | | |
|---|---|---|---|
| 17 | 22 | 15 | 20 |
| 26 | 11 | 24 | 13 |
| 19 | 18 | 21 | 16 |
| 12 | 23 | 14 | 25 |

### ఆల్ ఇండియా పాప్యులారిటీ పోటీ

(అమ్మకమునకు పెంచుట కొరకు ఏర్పాటు)

మొదటి బహుమతి: మొత్తం సొల్యూషన్ సరియైనది అయినచో ఒక వెయ్యి నగదు. రెండవ బహుమతి: పై మూడు అడ్డ వరుసలలో సరియైనది అయినచో అయిదు వందలు నగదు. మూడవ బహుమతి: సోని మూవర్ డిలక్స్ 3 బ్యాండ్ ట్రాన్సిస్టరు 260 ఎక్కువ ఎంట్రీలకు ధర: 270/-లో సగం ధర.

నిబంధనలు: 1. ఖాళీ కాగితముపై 12 నుండి 27 వరకుగల అంకెలను ఉపయోగించి ఎటు కూడినా మొత్తం 78 వచ్చునట్లు వేయాలి. 2. సీల్డు సొల్యూషన్ మా కార్యాలయమునందుంచబడినది. అది ఎమ్. డి. చే స్వయంగా తెరువబడును. 3. ఈ పోటీకి ఎంట్రీ ఫీజు లేనందువల్ల మొదటి మరియు రెండవ బహుమతులు మా సీల్డు సొల్యూషన్‌తో సరిపోయినప్పుడు మాత్రమే ఇవ్వబడును. అట్లు లేనియెడల మొదటి. రెండవ బహుమతులుండవు. 4. మూడవ బహుమతి గెలుపొందినవారు పోస్టేజి ప్యాకింగ్ ఇన్సూరెన్సు, లెదర్ కేస్ ఖర్చులు మొదలయినవి చెల్లించాలి. 5. మూడవ బహుమతి గెలుపొందిన వారికి నగదు బహుమతులుండవు. 6. ఒక ఎంట్రీదారుడు ఒక ఎంట్రీ మాత్రమే పంపాలి. 7. లావాదేవీలు అలీఘర్ సివిల్ కోర్టునందు మాత్రమే. 8. ఎంట్రీలు హిందీ లేక ఇంగ్లీషులో మాత్రమే పంపాలి.

ముగింపు తేదీ: 24-9-77 ఫలితం: 26-9-77

MAYUR TRADERS (AJS-78) Jaiganj, ALIGARH-.

పేస్తారని తెలుసు" మరీ నిజం, మరీ అబద్ధమూ కాకుండా.

"అంతకిమించి ఆలోచించలేడనీ, ఒక స్థిరమైన బుద్ధి లేదనీ తెలుసా? వాడి మానాన్న వాడ్ని వదిలేస్తే పెడదార్లు పడతాడనీ తెలుసా?"

"ఏమో" మహికి యిదంతా ఎక్కడికి దారితీస్తుందో తెలియడంలేదు. ఆవిడ ఏమనుకుందో, టీ కప్పుల్లోకి పోసేదాకా మాట్లాడలేదు. మహిని గమనిస్తూ వూరుకుంది.

"వంటొచ్చా?"

"వచ్చు!"

"మాంసం ముట్టవు కాబోలు. బ్రాహ్మణుల పిల్లవి." హాల్లోకి దారితీస్తూ అంది ఆవిడ.

మహి నవ్వింది. "మాకేం పట్టింపు లేదు. ఇంట్లో తినంగాని, బయట నాన్నగారూ నేనూ తింటాం." రాజు చేసిన అలవాటే అది....

ఆవిడ నవ్వు దాచుకుంటూ అంది "భ్రష్టులయిపోయిన బ్రాహ్మణులు." అని. ఆ నవ్వు గమనించిన మహీ నవ్వేసింది. "ఈ రోజుల్లో యిష్టాయిష్టాల మీదేగానీ కులాల మీద ఆధారపడి లేదుగా అది" అంది ఆవిడి ఎదుట నిలబడింది.

"కూర్చో అమ్మాయి. నీతో యింకా మాట్లాడాలి" అంది. మహి ఉసూరుమంది. యింకానా యింకా ఏమ్మాట్లాడుతుందీవిడ?

"ఏం చదువుతున్నావిప్పుడూ?" చెప్పింది. "పూర్తిచేసి ఏం చేస్తావు?"

"యింకా ఆలోచించుకో లేదంది" మహి.

ఆవిడ మళ్ళీ నవ్వింది.

"ఈ కాలం వాళ్ళింతే. మంచి జరగాల్సినది అలోచించరు. ఏ రోజు కారోజు బ్రతుకుతారు, భవిష్యత్తు చక్కపరుచుకోవాలంటూ లేదు! "పెళ్ళి చేసుకోవూ?"

"చేసుకుంటానమ్మా, ఓ మూడేళ్ళు పోయాక." మహి అవాక్కయింది.

"నా కొడుకుని పెళ్ళి చేసుకుంటావా?" ఉరమని పిడుగులా వచ్చింది ఆ ప్రశ్న. తలొంచుకుని, ఆ ప్రశ్నని జీర్ణించుకుంది మహి.

"ఆయన చదువు పూర్తవకుండా పెళ్ళేమిటి?" కాలయాపన చేస్తూ.

"యింకో ఏడులో అయిపోదూ, అయినా వాడేం వెలగబెడుతున్నాడు గనక? బిజినెస్సు చూసుకోగలడా, సంతకాలు పెట్టగలడా, యింక డిగ్రీ ఎందుకూ, గొప్పకి కాని. వాడికి చాలా ఆస్తి వుంది తెలుసా?"

"పెళ్ళి చేసుకునేది ఆయనకదా, ఆయన సమ్మతి తీసుకోరా?" మహి డొంక తిరుగుడుగా కూపీ లాగే ప్రయత్నం చేసింది.

ఉచితం !! **ముత్యాల సరాలు** FREE !!

# ఎన్నికలు — పొరపాట్లు

మానవ జీవితములో "ఎన్నికలు" చేసుకొనే తరుణం ప్రతివ్యక్తికి తటస్థపడుతూ ఉంటాయి. విద్యలో ఏ విద్యారంగంలో ప్రవేశించాలి. ఉద్యోగములో ఏ ఉద్యోగం ఎన్నుకోవాలి, వివాహంలో ఎవ్వరిని పెళ్ళాడాలి? ఇలా ప్రశ్నలు ఎదురైనప్పుడు సందిగ్ధములో పడి అనేకులు పొరపాటు చేస్తూ ఉంటారు.

పొరపాట్లు మానవులకు సహజమే. విద్యావంతులు, విద్యావిహీనులు పొరపాట్లు చేస్తూనేయుంటారు. ఎంతో పేరు ప్రఖ్యాతులు గాంచిన ఒక వైద్యురాలు శస్త్రచికిత్స చేస్తూ చికిత్సకనివచ్చిన వ్యక్తి గర్భకోశములో ఒక "స్వాబ్" ఉంచి పైన కుట్లు వేసేసింది. బీడీ ముట్టించి అగ్గిపుల్ల ఆర్పకుండా పడవేయుటద్వారా వందలాది గుడిసెలు కాలి భస్మమై వేలాది రూపాయల నష్టం కలిగించుటయే కాకుండా గుడిసెల్లో మైమరచి నిదురించిన ఇద్దరు పసిపాపల ప్రాణాల్ని ఆహుతి తీసుకొంది. ఒకడు ఏసుక్రీస్తు వొద్దకు వచ్చి "నిత్య జీవము పొందుటకు నేనే మంచి కార్యము చేయవలెనని" ప్రశ్నించాడు. ఈ యౌవనుడు మంచి క్రియలు చేయుటద్వారా నిత్యజీవము పొందవచ్చునని నమ్మినవాడు. ధర్మ శాస్త్రపు ఆజ్ఞలన్నిటిని అనగా, "నరహత్య చేయవద్దు, వ్యభిచరింపవద్దు. దొంగలవద్దు, నీ తల్లిదండ్రులను సన్మానింపుము. నీవలె నీ పొరుగువానిని ప్రేమింపవలెనని" ఆజ్ఞలన్నిటిని అతడు గైకొన్నవాడే. అయితే ఏసుప్రభు వానితో "నీవు పరిపూర్ణుడగుటకు నీ ఆస్తిని అమ్మి పేదలకిమ్ము. అప్పుడు నీకు పరలోకములో ధనము కలుగును. నీవు వచ్చి నన్ను వెంబడించమని సెలవియ్యగా! ఆ యౌవనుడు మిగుల ఆస్తి కలవాడు గనుక ఆ మాట విని వ్యసనపడుచు, వెళ్ళిపోయెనని పరిశుద్ధ గ్రంథములో వ్రాయబడియున్నది. అనేకమంది ఈనాడు కూడా దేవునితోపాటు, చిల్లర దేవుళ్ళను పూజిస్తే దైవాజ్ఞలన్నిటిని గైకొనుచున్నామని భ్రమపడుతూ ఉంటారు. అయితే నిజదేవునికి, చిల్లర దేవుళ్ళకు మధ్య ఎన్నుకొనే పరిస్థితి ఏర్పడినప్పుడు నిజదేవుని విడిచి చిల్లర దేవుళ్ళను వెంబడిస్తుంటారు. మానవుని హృదయ పీఠంమీద దేవుడు స్వాధిపత్యం వహించి సర్వాధికారిగా ఏలాలని కోరుకుంటాడుగాని, చిల్లర దేవుళ్ళతో పాటు తాను అక్కడ నివాసమేర్పరచుకొనుటకు సమ్మతించడు. సత్యం-అసత్యం, వెలుగు-చీకటి, దేవుడు-దయ్యాలు ఒకేచోట, ఒకే కాలములో నివసించుట అసాధ్యం. ఒకటిని కావాలని కోరుకొన్నప్పుడు మరొకటిని వదులుకొనుటకు సిద్ధంగా ఉండాలి. ఈ యౌవనుడు లోకములోని ఆస్తినంతా సంపాదించుకొని ప్రభువును పోగొట్టుకొనుటలో ఎంతగొప్ప పొరపాటుచేసి, సత్యదేవునితో పాటు నిత్యజీవమును పోగొట్టుకొన్నాడు. రక్షణ ఉచితము "శిక్యరీకము" ఖరీదుతో కూడిన పని. మనుష్యులు పెట్టే క్షోభను భరిస్తూ "అహం" చంపుకొని దేవుని ఒక్కని కోసం సేవ నొనర్చిన నాడే మనం నిత్య జీవం పొందగలము.

—చదలవాడ చంద్రమతీదేవి

| ఉచితం | ఉచితం | ఉచితం |
|---|---|---|

భగవత్స్వరూపుడైన ఏసుక్రీస్తు జీవిత చరిత్ర, ఆయన బోధలు తెలిపే ఆకర్షణీయమైన ఉచిత పుస్తకంగాని. ఆకర్షణీయమైన డిప్లొమా పొందటానికి ఉచితంగా లభించే బైబిలు కోర్సుగాని కావాలనుకుంటే. మీ చిరునామా మాకు ఈ రోజే తెల్పండి. పోస్టు ఖర్చులు కూడా మేమే భరించి మీకు ఉచితంగా పంపుతాము.

ఇదీ అడ్రసు
S. జాన్ దేవిడ్,
A. M. G.
పోస్టు బాక్సు-12,
చిలకలూరిపేట,
గుంటూరు జిల్లా (A.M.G.)

Gospel Message inserted by A. M. G.



"తరం మారింది" లో ప్రవీణ

"వాడికేం తెలుసు. నేనెన్నిక చేసే పిల్లకి తాళి కడతాడంతే."

"పెళ్లైనా నచ్చద్దూ?" మహి ఓరగా చూసింది. "నాకు నచ్చితే చాలదూ?" ఎదురడిగింది ఆవిడ. మహి నవ్వేసింది.

"బాగుందమ్మా కాపరం చేసేది మీరా, మీ కొడుకా?" అంది.

ఆవిడ టీ కప్పు కింద పెట్టింది. "చూడు మహేశ్వరీ, నేను నూరేళ్ళూ ఖాయంగా బ్రతుకుతాను. నేను చచ్చేదాకా నా యింట్లో నామాటే చెల్లుతుంది. వాడి పెళ్ళాం, నా కోడలు నా కనుకూలంగావుంటే యింట్లో అనవసరంగా కలతలు రేగవు. అందుకే, నేనే వెతికి, వాడి పెళ్ళి చేసి, కోడల్ని తెచ్చుకుంటాను."

"మీకన్నా ఎక్కువ కాలం బ్రతికి వుండే మీ కొడుకు సుఖం అక్కర్లేదూ?" ఏమూల తనలో అంత ధైర్యం దాగుందో తెలియలేదు.

"వాడి సుఖం కోసమేగా నా తాపత్రయమంతా.... అయినా నా ప్రశ్నకి నువ్వు జవాబివ్వలేదు."

"మీ కొడుకు యిష్టమూ, ఆయన మనసులో వేరెవరైనా వున్నారేమో ఆలోచించరూ?"

"రాజు ఇష్టం అలా ఉంచు, వాణ్ణి పెళ్ళాడ్డం నీకిష్టమా. చెప్పు."

"చూడండమ్మా, నేనంటే ఇష్టంలేని మనిషిని నేనెలా పెళ్ళాడను?" మహి ఇంకా నవ్వుతూనే అంది.

"నీకిష్టమేనంటావు" ఆ స్టేట్‌మెంటులో సొగుగులు ఎత్తి చూపిస్తూ ఆవిడ కుతూహలంగా చూసింది.

"మొన్న మొన్ననే నేను విన్నాను! రాజుకు ఒకమ్మాయంటే ప్రత్యేకంగా అభిమానం...." మహి అర్ధోక్తితో ఆపింది.

"వాడి మొహం! కన్పించిన ప్రతి అమ్మాయి మీదా వాడు ప్రత్యేకాభిమానం చూపుతాడు. ఆవిడ విషయాన్నిట్టే కొట్టి పారేసింది.

"నేనొకటి అడుగుతాను." మహి ధైర్యం కూడదీసుకుంది. "మీరే మీ కొడుక్కి సంబంధం వెతికే మాటుంటే వర్ణాంతరం చేస్తానంటారేం?"

"బాగా అడిగావు." ఆవిడ నవ్వింది. "మా రాజుకి వర్ణాంతరం రాసివుంది. నీ సంగతీ ఎరుగుదున్నేను. ఈ డొంక తిరుగుడు మానేసి తిన్నగా చెప్పు. రాజు అంటే నీ కిష్టమేనా?"

మహి మెల్లిగా అంది. "ఆయన వేరెవర్నో ప్రేమిస్తుంటే, నన్నెందుకు అడుగుతారు. ఆమెనే ఇచ్చి చెయ్యండి."

"నీ దగ్గరే వాడు కొన్నాళ్ళు విలకడగా వున్నాడని నాకు తెలుసు తల్లీ, వాడు వందలాది ఆడపిల్లల వెంట తిరిగాడు. నువ్వు కాలేజి వదలకపోయుంటే ఈ వ్యవహారం మొదలవకపోను. వాడూ, నేనూ నువ్వూ కూడా సుఖపడతాం ఈ పెళ్ళి జరిగితే."

"నాకూ పౌరుషం వుంది." మహి విసురుగా అంది. "మీ అబ్బాయి చపలచిత్తుడు. అంతా మీ చిత్తం వచ్చినట్లు జరుగుతుందనుకోకండి. మీ రాజంటే నాకిష్టంలేదు. మీ స్వార్థం కోసం ఆయన్ని, ఆ అమ్మాయినీ విడదీయకండి."

ఈవిడ ఏమనుకుంటోంది? తనసంగతీ, ప్రమీల సంగతీ ఈవిడకెలా తెలుసు? మహి వెక్కసాగింది. ఆవిడ మహి దగ్గర కొచ్చి తలమీద చెయ్యి వేసింది. "నీ కిష్టం లేకపోతే యింతవాగి, యిలా ఏడవ్వు. నిష్కర్షగా చెప్పి వుందువు. రేపువచ్చి మీ నాన్నని అడుగుతాను. ప్రమీల సంగతి మటుకు మరిచిపో. రాజు దగ్గర ఆ విషయం ఎత్తితే నా మీదొట్టు" అంది.

ఉక్రోషంగా విసకొట్టింది మహి. "నాకొద్దంటే వినరేం?" అంది. "చాలించు తల్లీ, మనిద్దరికీ తెలుసు నిజమేమిటో. రాజు కార్లో వున్నాడు తెల్సా?" మహికి దిష్టి తీసి మెటికలు విరుచుకుందావిడ.

"మా నాన్నే చెప్తారయితే, నా కిష్టం లేదనీ, వర్ణాంతరం చెయ్యమనీ...." అంది ఉడుకుమోత్తనంగా.

"చూద్దామే అమ్మా అదిన్నూ. రాజుతో నీ స్నేహం గురించి అబద్ధం చెప్తావుటే మీ అమ్మా నాన్నతో?" ఆవిడ తలుపు తెరిచింది.

"ఇది బ్లాక్‌మయిల్" మహి అరిచినంత పని చేసింది. ఆవిడ "రాజుతో అయిదు నిముషాలు మాట్లాడే ఛాన్సిస్తున్నాను. తర్వాత పెళ్ళిలోనే చూడాలి వాడ్ని నువ్వు" అంది నవ్వుతూ. "నా పాట యిష్టమా నీకు?" కుతూహలంగా అడిగింది.

"చాలా ఇష్టం. కాని మీకసలు హృదయం లేదు." మహి పరుగునడకతో వెళ్ళి ఆవిడ కాళ్ళకి నమస్కరించింది.

"మహీ, మనం దెబ్బలాడుకొన్నాక, ఒక్కరోజు శాంతంగా వుండలేకపోయాను. ఆ రోజు కాంటీనులో నీతో చెప్దామనుకున్నాను, అమ్మ వస్తుందని. నువ్వు వెళ్ళిపోయావు. నేనంటే అసహ్యపడ్డావా........ అన్నాళ్ళు నిన్ను విడిచి వున్నందుకు?" మహి మౌనం జవాబిచ్చింది.

"అంతా అమ్మతో ధైర్యంగా చెప్పేశాను. బాగా తిట్టిపోసింది మొదట" మహి వో వేలకొలదీ సందేహాలు. ఏ సంగతి అంతా చెప్పాడు? ప్రమీల సంగతా? తనకి తెలీదనే అనుకుంటున్నాడా? ఎన్నాళ్ళు రహస్యంగా వుంటుందీ విషయం? నోరు విప్పలేదుకాని అత్తగారిమీద గౌరవంకొద్దీ.

ఒక యింట్లోంచి లక్ష్మి యింకో యింట్లో దీపం వెలిగించింది. పెళ్ళికి వచ్చిన మహి స్నేహితులు, రాజు స్నేహితులూ అసలేం జరిగిందో తెలియక ఊహాగానాలు చేశారు. పెళ్ళికి ప్రమీల అన్నా, వదినలనీ, ప్రమీలనీ కూడా పిలిచింది రాజు తల్లి, ప్రమీల ప్రెజంటేషనిచ్చి. "మీ రదృష్టవంతులు" అంది.

చాలామంది అదే అనడంవల్ల కాబోలు, మహి ఆ మాటల్ని పట్టించుకోలేదు. 'ఇరువైపులా ఒప్పుకొని, అంత ఘనంగా పెళ్ళి జరపడం, పిల్లల ప్రేమలని సజీవంగా వుంచడం గొప్ప విషయం' అని అనుకుంటుంటే విన్న మహి నవ్వుకుంది.

"అత్తగారి పట్టుదల తెలియక అలా అంటున్నారనుకుంది. ఆవిడ పట్టుపట్టి తన కొడుకు పెళ్ళిలో తనే కచ్చేరీ చేసింది.

ఆ రాత్రి "ఐ లవ్ యూ మహీ" అని రాజు అంటే, ప్రేమించిన ప్రతి స్త్రీలాగే గతాన్ని విస్మరించి, అతన్ని నమ్మింది మహి.

మొదటి కాన్పులోనే ఆడపిల్లలిద్దర్ని కన్నపుడు మాత్రం, రాజు ప్రమీల సంగతి ఎత్తకపోవడంవల్లే ననుకుంది మహి.

★